క్లుప్తంగా

నిమజ్జనానికి ఏర్పాట్లు


చెత్త చెదారాన్ని తొలగిస్తున్న మున్సిపల్ కార్మికులు

నర్సాపూర్: సద్దుల బతుకమ్మ నిమజ్జనానికి చెరువు వద్ద మున్సిపల్ సిబ్బంది మంగళవారం ఏర్పాట్లు చేపట్టారు. అందులో భాగంగా రాయరావు చెరువు పరిసరాలతో పాటు చెత్త చెదారాన్ని తొలగించారు. ఎన్జీఓస్ కాలనీ హనుమాన్ ఆలయం నుంచి చెరువు వరకు ప్రత్యేక వీధిలైట్లు ఏర్పాటు చేయనున్నట్లు సిబ్బంది చెప్పారు.

గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్


హోమగుండం వద్ద రాజిరెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి అన్నారు. మండలంలోని మహ్మద్‌నగర్‌తండాలో నూతనంగా నిర్మించిన సేవాలాల్ ఆలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, పెంట్యానాయక్, హన్మేష, వెంకటరెడ్డి, పోతిరెడ్డి, యాదుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార కమిటీ ఏర్పాటు


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు శ్రీమాన్‌రెడ్డి ఆధ్వర్యంలో జంగరాయి గ్రామానికి చెందిన సాయిలు కన్వీనర్‌గా ఆరు ప్రచార కమిటీ బృందాలను ఏర్పాటు చేశారు. మండల కమిటీలో కామారం రామ్‌రెడ్డి, మిర్జాపల్లి ప్రభాకర్, జంగరాయి గోపాల్‌రెడ్డి, కామారం తండా మోహన్‌నాయక్, చిన్నశంకరంపేట రమేశ్‌గౌడ్, గవ్వలపల్లి గంగా నరేందర్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఎం.రంగారావు, సత్యనారాయణ, ఎల్.రామకిష్టయ్య, రాఘవులు, కాంగ్రెస్ మండల నాయకులు సుధాకర్, రామ్‌చంద్రం, ఆశోక్, జీవన్, రాజశేఖర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మదేవికి బోనాలు


మహ్మద్‌నగర్‌లో బోనాలతో భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్ నగర్ గ్రామంలో పోచమ్మకు గ్రామస్తులు బోనాలు తీసి, మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం బోనాల వద్ద డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దివ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ వెంకన్న, గ్రామస్తులు వెంకట్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనాలకు దసరా కళ

ప్రత్యేక ఆఫర్లు


పట్టణంలో ఏర్పాటు చేసిన షోరూం

మెదక్: దసరా పండగ సందర్భంగా కొనుగోలుదారులను ఆకర్షించేందుకు వాహన కంపెనీలు ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. జిల్లాలో వాహన షోరూంల్లో సందడి నెలకొంది. విజయ దశమి, దీపావళి నేపథ్యంలో విక్రయాలను పెంచుకునేందుకు వాహన కంపెనీలు ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. సులభ వాయిదాలపై కొనుగోలుకు రుణ సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. జీరో డౌన్ పేమెంట్‌తో బైక్ కొనుగోలు చేసే అవకాశం కూడా ఇస్తున్నాయి. అలాగే గిఫ్ట్ ఆఫర్లు, డిస్కౌంట్లను కూడా ప్రకటిస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని షోరూంల్లో కొత్త మోడళ్ల బైక్‌లను ప్రదర్శనకు పెడుతున్నారు. దీంతో కొత్త వాహనాల బుకింగ్‌లు జోరుగా సాగుతున్నాయి.

జగన్మాత నమోస్తుతే..

జిల్లా వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవార్లను మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. మూడవ రోజు అమ్మవారు చంద్రఘంటా దేవిగా, భక్తులకు దర్శనమించారు.


పెద్దశంకరంపేటలో సామూహిక కుంకుమార్చనలు


టేక్మాల్‌లో కుంకుమార్చన


రేగోడ్(మెదక్): పూజలు చేస్తున్న భక్తులు


శివ్వంపేట(నర్సాపూర్): గోమారంలో ..


కౌడిపల్లిలో ..


అల్లాదుర్గం(మెదక్): రెడ్డిపల్లిలో..


టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో ..

ఎన్నికల నియమాలు పాటించండి


వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ

టేక్మాల్(మెదక్): ప్రతి ఒక్కరూ తప్పకుండా ఎన్నికల నియమాలు పాటించాలని ఎస్‌ఐ రమేశ్ తెలిపారు. మంగళవారం మండలంలోని బొడ్మట్‌పల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిబంధనల ప్రకారం రూ.50వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకు వెళ్లరాదన్నారు. అనుమతులు లేనిదే సమావేశాలు నిర్వహించొద్దని, నిబంధనలు ఎవరు అతిక్రమించినా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో హెడ్‌కానిస్టేబుల్ సంగయ్య, కానిస్టేబుల్ రవీందర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

‘విమర్శించే హక్కులేదు’


మాట్లాడుతున్న వెంగళ్‌రావు

చేగుంట(తూప్రాన్): డబ్బుల కోసం పనిచేసే బీఆర్ఎస్ నాయకులకు తనను విమర్శించే హక్కు లేదని బీజేపీ నాయకుడు వెంగళ్‌రావు అన్నారు. చేగుంటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గాన్ని కొత్త ప్రభాకర్ రెడ్డి అభివృద్ధి చేసే సత్తా లేదని గ్రహించి బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరినట్లు తెలిపారు. తాను బీజేపీలో చేరగానే బీఆర్ఎస్ నాయకులు చేసే ఆరోపణల్లో నిజం లేదని పేర్కొన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు భూపాల్, మాజీ సర్పంచ్‌లు రఘువీర్, నాగభూషణం, జగన్‌గౌడ్, బీజేపీ నాయకులు గోవింద్, సంతోష్‌రెడ్డి, హరిశంకర్, చంద్రశేఖర్, పలు గ్రామాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు


పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు

మెదక్ కలెక్టరేట్: నియోజకవర్గంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మంగళవారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బొజ్జ పవన్, జీవన్‌రావు, గంగా నరేందర్ పాల్గొన్నారు. కర్తలు

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

జిల్లా వ్యాప్తంగా మంగళవారం బతుకమ్మ వేడుకలను మహిళలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలు కళాశాలల్లో విద్యార్థులు పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు.


నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బతుకమ్మ సంబరాల్లో విద్యార్థినులు, ప్రిన్సిపాల్


టేక్మాల్(మెదక్): కళాశాలలో కోలాటలు ఆడుతున్న విద్యార్థులు


శివ్వంపేట(నర్సాపూర్): పిల్లుట్లలో..


కౌడిపల్లిలో..


టేక్మాల్(మెదక్): పల్వంచలో..

తాళం వేసిన నాలుగు ఇళ్లలో చోరీ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కంచన్‌పల్లిలో తాళం వేసిన నాలుగు ఇళ్లల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. సోమవారం రాత్రి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చాకలి బుచ్చమ్మ, యాదయ్య, చల్ల పాపయ్య కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో ఉంటారు. నీలబోయిన మల్లయ్య కుటుంబ సభ్యులతో దైవదర్శనానికి వెళ్లారు. కాగా తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడి ఉంటారని గ్రామస్తులు చెప్తున్నారు. అటుగా వెళ్లిన గ్రామస్తులు తాళం పగులగొట్టి డోర్లు తీసిన విషయాన్ని గమనించడంతో పోలీసులకు, బాధితులకు సమాచారం ఇచ్చారు. దీంతో కౌడిపల్లి ఎస్‌ఐ శివప్రసాద్‌రెడ్డి, క్లూస్‌టీం అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. చాకలి బుచ్చమ్మ పింఛన్ డబ్బులు రూ. 10వేలు నగదు ఉండగా చోరీ అయినట్లు సమాచారం. మిగతా బాధితులు అందుబాటులో లేకపోవడంతో నగదు ఇతర వస్తువుల ఏమైన చోరీ జరిగిన విషయం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యసనాలకు బానిసై ఆత్మహత్య


నరేశ్(ఫైల్)

కొల్చారం(నర్సాపూర్): వ్యసనాలకు బానిసైన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రం కొల్చారంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ మహమ్మద్ గౌస్, మృతుడి తండ్రి సత్తయ్య కథనం ప్రకారం వివరాలు.. మృతుడు చింతల నరేశ్(32)కి పాపన్నపేట మండలం కొడిపాక గ్రామానికి చెందిన స్వప్నతో ఐదేళ్ల క్రితం వివాహమైంది. తండ్రికి వ్యవసాయ పనుల్లో చేదోడు వాదోడుగా ఉండాల్సిన నరేశ్ మంద్యానికి, చిన్న చిన్న దొంగతనాలకు బానిస అయ్యాడు. ఇది భరించలేని మృతుడి భార్య స్వప్న నాలుగు నెలల క్రితం కుమారుడు, కూతురుతో పుట్టింటికీ వెళ్లింది. దీంతో భార్య రాకపోవడం మరింత వ్యసనాలకు లోనైనా నరేశ్ తరచు తండ్రితో గొడవ పడేవాడని, ఇదే క్రమంలో సోమవారం పొద్దు పోయాక ఎవరు ఇంట్లో లేని సమయంలో ఇంట్లో సీ ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకున్న ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

తాగునీటికి కటకట

వెల్దుర్తి(తూప్రాన్): పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీలో మంచినీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. మూడు, నాలుగు రోజులకోసారి భగీరథ నీరు సరఫరా చేస్తుండడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినా.. వారు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి, తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం


ఎన్నికల ప్రచారం చేస్తున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాక: బీఆర్ఎస్, బీజేపీతో ఒరిగేది శూన్యమని, ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దుబ్బాకలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆత్మగౌరవ యాత్ర నిర్వహించారు. ఇంటింటి ఎన్నికల ప్రచారం చేస్తూ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు అంశాలను ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

పండగ వేళ.. ప్రయాణాల్లో జాగ్రత్త

- రహదారులపై భారీ సంఖ్యలో వాహనాల ప్రయాణం
- ప్రమాదాల నివారణకు చర్యలు


బొడ్మట్‌పల్లి వద్ద ఇటీవల ప్రమాదానికి గురైన వాహనం

పెద్దశంకరంపేట(మెదక్): పండగల వేళ ప్రమాదాలు పొంచి ఉంటున్నాయి. ప్రస్తుతం బతుకమ్మ, దసరా పండగల నేపథ్యంలో పట్టణాల నుంచి తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు వివిధ వాహనాల్లో ప్రజలు ప్రయాణిస్తుంటారు. సమయానికి ఆర్టీసీ బస్సులు దొరకకపోవడంతో ప్రైవేట్ వాహనాల్లో పరిమితికి మించి వెళ్లడం వల్ల ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది.

పరిమితికి మించి ప్రయాణించొద్దు

తమ స్వగ్రామాలకు వచ్చే ప్రజలు పరిమితికి మించి వాహనాల్లో వెళ్లొద్దు. డ్రైవర్లు నియంత్రణ కోల్పోవడం, అధిక స్పీడుతో వెళ్లడం వల్ల మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవించొద్దు. ఆర్టీసీ వాహనాల్లో మాత్రమే ప్రయాణించాలి. ప్రైవేట్ వాహనాల్లో వెళ్లే వారు పరిమితికి మించి వెళ్లొద్దు. ప్రస్తుతం ఉదయం వేళ పొగమంచు కారణంగా తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల బొడ్మట్‌పల్లి గ్రామం వద్ద వాహనాన్ని తప్పించబోయి టవేరా వాహనం లారీని ఢీకొన్న సంఘటనలో ఒకరు చనిపోగా కొంతమంది గాయాలపాలయ్యారు. 161వ జాతీయ ప్రధాన రహదారిపై పలుచోట్ల ప్రమాదాల ఎక్కువగా జరుగుతున్నాయి. పోలీసులు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నా.. ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా కమలాపూర్, కట్టెల వెంకటాపూర్, కోళపల్లి, రాఘవానితండా గ్రామాల వద్ద వేగ నియంత్రణల ఏర్పాటుతో పాటు రాత్రి వేళ జాతీయ రహదారిపై విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

జాగ్రత్తలు పాటించాలి



ఇతర ప్రాంతాల నుంచి తమ స్వగ్రామాలకు వచ్చే ప్రయాణికులు జాగ్రత్తలు పాటించాలి.వాహనాలను నెమ్మదిగా నడపడంతో పాటు బ్లాక్ స్పాట్స్ వద్ద జాగ్రత్తగా వెళ్లాలి. పరిమితికి మించి ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించొద్దు. బైక్‌లు, ఇతర వాహనాలను నడిపే వారు మద్యం సేవించొద్దు..

–బాలరాజు, ఎస్‌ఐ, పెద్దశంకరంపేట

పత్తిలో అధిక సాంద్రత మేలు


పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ రాజు

మర్కూక్(గజ్వేల్): అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంటలను సాగుచేస్తే అత్యధిక దిగుబడులు సాధించవచ్చని భారతదేశ పత్తి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాజు తెలిపారు. మంగళవారం మండలంలోని చేబర్తి గ్రామంలో రైతు అశోక్ సాగు చేస్తున్న పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కూలీల కొరత అధిగమించాలంటే విత్తనం విత్తినప్పటి నుంచి పత్తి తీసేవరకు యాంత్రీకరణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వంగడాల పంట కాలం తక్కువగా ఉండటంవల్ల కాయల పూత 20 నుంచి 30 వరకు వస్తుందని తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేందర్‌రెడ్డి, శాస్త్రవేత్తలు రవికుమార్, రాశీ కంపెని ప్రతినిధులు మనోజ్, బలరాం, వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు

సంక్షిప్త వార్తలు

◆ **అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి**


పోచయ్య(ఫైల్)

హవేళిఘనాపూర్: అనారోగ్యంతో బాధపడుతూ మాజీ సర్పంచ్ మృతి చెందిన ఘటన మండలంలోని శమ్నాపూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కాసుల పోచయ్య(55) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఆయన భౌతికకాయం వద్ద సర్పంచ్ లింగం నివాళులర్పించారు.

◆ **108 వాహనాల పరిశీలన**


మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్, సూపర్‌వైజర్ మహేశ్‌కుమార్ పరిశీలించార మెడిసిన్స్, పరికరాలను పరిశీలించారు. కార్యక్రమంలో

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రంలో ఉన్న 108, 102 వాహనాలను మంగళవారం ఉమ్మడి సిబ్బంది దుర్గాప్రసాద్, సతీశ్ నరేశ్ పాల్గొన్నారు.

◆ **గుండెపోటుతో యువకుడు మృతి**

తూప్రాన్: గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ఇస్లాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అజయ్(30) సోమవారం రాత్రి ఇంట్లో ఉండగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య లావణ్య, చిన్న పిల్లలు ఉన్నారు.

◆ **కబడ్డీ పోటీలు**



కొల్చారం(నర్సాపూర్): మండలంలోని పైతర గ్రామంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఫ్రెండ్స్ యూత్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. బీఆర్ఎస్ యువజన నాయకుడు దివ్య రవితేజరెడ్డి సౌజన్యంతో పోటీలను నిర్వహిస్తున్నారు.

◆ **బాధిత కుటుంబాలకు చేయూత**

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని తిగుల్ గ్రామంలో ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులు ప్రమాదవశాత్తు బతుకమ్మ చెరువులోపడి మృతి చెందిన విషయం తెల్సిందే. మంగళవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలను పరామర్శించారు. యాదమ్మ, భారతి కుటుంబాలకు రూ.6 వేల చొప్పున, బాబు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు మల్లేశం, ప్రధాన కార్యదర్శి నరేందర్, మాజీ అధ్యక్షుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

◆ **రాజకీయంగా చైతన్యం కావాలి**

మిరుదొడ్డి(దుబ్బాక): మాదిగలు రాజకీయంగా చైతన్యం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకుడు ముత్యాల భూపాల్ అన్నారు. మండల పరిధిలోని కాసులాబాద్‌కు చెందిన ఈయన గతంలో మంజీర దళిత సేవా సమితి, డీబీఎఫ్ వంటి పలు ప్రజా సంఘాల్లో పనిచేశారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ టీఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు మాదిగలను మోసం చేస్తున్నాయన్నారు. తనకు పదవీ బాధ్యతలు అప్పగించిన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.